పెద్ద కథ

# మార్పుకి మరోపేరు

శివరాజు సుబ్బలక్ష్మి

వెంకాలు వచ్చిన దగ్గరనించీ, పట్నం చూపించమని గురవయ్యని అడుగుతోంది. అప్ప. పత్తాలు వినకుండా, "ఏటీ మంతనాలు ఆడుతోంది?" అని అల్లుడు గురవయ్యని అడిగింది రత్తమ్మ. పెద్దింటోరి ఇస్త్రీబట్టలు మూటకడుతూ. "ఆ, ఏమిలేదు పట్నం చూడాలని మురుస్తోంది. రేపు జమిందోరిగారి బట్టలు పట్టుకెళ్లాల తీసుకెడతానంటుండా" నంటూ గురవయ్య రత్తమ్మకి నసుగుతూ చెప్పాడు. "లోపల గుమ్మంలో కూర్చుని పిల్లకి పాలిచ్చే పత్తాలు. "రేపు ఎల్లిపోద్దిగా! ఇంకేం చూపిత్తవులే" అంది.

"ఎంకాల్ని అట్టిపెట్టుకుంటా వన్నావు గదే? అంటూ విస్త్రీపెట్టి మీద నీళ్ళుచల్లి చూసుకున్నాడు, వేడి ఎక్కిందేమోనని గురవయ్య.

"నేను అట్టిపెటమంటుంటే. మాయమ్మ ఉదంటూండాది ఏం. చేసేది. ఎల్లనీ అని వూరుకున్నా" నని పత్తాలు గురవయ్యకి చెప్పి, పిల్లాడిని కిందకి వదిలి, రవికముడి బిగించుకుంటూ గురవయ్య దగ్గరకి వచ్చింది బట్టలు మడిచేందుకు.

కోడికూతవేళ చాకలి పేటలో సందడి బయలు దేరింది. రత్తమ్మ లేచి ఎంకాల్ని తొందరగాలే పోదాం అంది. వెంకాలు ఆ రోజు వుందామని మారాం చేసింది తల్లి దగ్గర. "మీ అయ్యవున్నప్పుడు నీ ముద్దులు చెల్లించుకున్నావు. నీమాటే చెల్లాలంటే ఎప్పటికీ చెల్లుదా? మీయన్న ఇరుసుకుపడతాడు ఎల్లంగానే. ఈడే వుండిపోయానని అంటూ విసుక్కుంటూ రత్తమ్మ తలుపు తీసుకు వీధిలోకి వెళ్ళి మళ్ళీ లోపలికి వచ్చి చీపురుతీసుకెళ్ళింది.

కళ్ళాపుజల్లే చప్పుడు విని మిద్దె తలుపు తీసుకు. పత్తాలు వాకిట్లోకి. జాటుముడి పెట్టుకుంటూ వచ్చింది. 'ఎల్తుండావేటి' అని తల్లిని అడిగింది. "వూ, లేదు, రేపు ఎల్తా" అంటూ మూలిగింది రత్తమ్మ.

వెంకాలు. లేచిన దగ్గరనించీ హడావిడిగా ఇంటిచుట్టూ తిరుగుతోంది. ఏదో గుర్తు వచ్చినట్టు రాములుగారి గుడిదగ్గరకి పరిగెట్టింది. గన్నేరు పువ్వులు, మందార పువ్వులు గోడెక్కి తెంపుకుంది. పూజారి అదలింపుతో ఇంటి ముఖము పట్టింది. పెరట్లో కూర్చుని పువ్వులు గుచ్చుకుంది. ముంతతో నీళ్ళు తెచ్చుకుంది. "సన్నీళ్ళా వోసుకుంటున్నావంటే" అంటూ వచ్చి కూతురు వీపు కుంకుడుకాయ పిప్పితో రుద్దింది రత్తమ్మ. తలి ఇచ్చిన పువ్వుల పరికిణీ కట్టుకుంది. ఎవరిదో ఇస్త్రీచేసిన సిల్కు జాకెట్టు దిల్ల మీద వుంటె. తీసుకు తొడుక్కుంది. రత్తమ్మ పురిషెడు నూనె తెచ్చి వెంకాలు అప్ప తలకు రుద్దింది. "వుండేసే మొఖానికి పూస్తా" వంటూ గూట్లో వున్న అద్దం ముక్కలో మొహం చూసుకుంది వెంకాలు. చెక్కుదువ్వెన్నతో, దువ్వన్ని జడకి వీలుగా చిక్కు తీసింది రత్తమ్మ. తలి చేతిలో జుట్టుని విడిపించుకుని తను తెచ్చుకున్న మూట దగ్గరకి పరిగెట్టింది. తిరణాల్లో కొనుక్కున్న ఇత్తడి నాగరం, జడకుచ్చులు తెచ్చుకుంది. వోపిగ్గ అవి పెట్టి జడ అల్లింది కూతురుకి రత్తమ్మ, గుచ్చుకున్న పువ్వులు తల్లో కూరుకుంది. రాతి పగడాల దండ డబ్బాలోది తీసి మెళ్ళో వేసుకుంది. కాటిక బొట్టూ దిట్టంగా పెట్టుకుంది, చెంపలు మళ్ళీ దువ్వుకుంది. అద్దం చూసుకుంటూ మురుస్తూ "జాకెటు మెడ పెద్దదయింది." అనుకుంటూ గాజులకున్న పిన్నులు, తీసి మెడమడిచి పెటింది.

నీపోకు పాలుగాపీ. సద్దికూడు తిను. మల్లి వచ్చేసరికి ఏ ఎలవుద్దో" అంది రత్తమ్మ వెంకాల్ని.

జరీ కండువాతో పాగా చుట్టుకుంటూ గురవయ్య "తొందరగా తిను. పొద్దు ఎక్కకండా ఎల్దాం" అన్నాడు వెంకాలుతో. వెడుతున్న సంబరంలో వెంకాలుకి తిండిమీద ధ్యాసలేదు. ఏదో తిని లేచింది. పమిట కేదయినా ఇవ్వమని గురవయ్య వడిగింది. గౌరంచు జరి కండువా తీసి ఇచ్చాడు. "అది ఇయ్యమోక. కాపు చూసిండంటే, గోల చేస్తడు" అంటూ. మిద్దె గదిలో బట్టలమూట సరిచేస్తున్న పత్తాలు అరిచింది. "వర్లేదులే" అంటూ గురవయ్య అన్నంగిన్ని ముందుకు తీసుకున్నాడు.

ఆ వ్యవధిలో మళ్ళీ అద్దం ముక్కలో మొహం చూసుకుంది. కొత్త చీపురుపుల్ల విరిచి ముక్కు కుట్టులో పెట్టుకుంది. చెవుల రేకులు తడిమి చూసుకుంది. పమిట ముందుకి, వెనక్కి జరుపుకుంది. అద్దంలో చూస్తూంటే తన మొహంలా లేదు. ఎవరో చూస్తున్నట్టుగా వుంది వెంకాలుకి.


గురవయ్య రిక్షా మాట్లాడి వెంకాలుని ఎక్కమన్నాడు. రత్తమ్మ వో పావలా వెంకాలు చేతిలో పెట్టి "నీకు కావల్సింది కొనుక్కో" మంది. వెంకాలు రిక్షా ఎక్కుతోంటే కాలికడియం కొట్టుకుంది. నెప్పితో గిలగిల్లాడినా పట్నం వెడుతున్న ఆనంద బాధని మరిపించింది. బటల మూటలు వెంకాలు పక్కన సర్ది పెటాడు. గురవయ్య. పత్తాలు. "మద్దినాల కొచ్చెయ్యి" అంటూ గురవయ్యకి చెప్పింది. రిక్షాతో కూడా గురవయ్య సైకిలుమీద వస్తున్నాడు.

వెంకాలు కనపడ్డవన్నీ రెప్ప ఆర్పకుండా చూస్తోంది. రెండోపక్క చూసేందుకు బట్టలమూట అడ్డుగా వుంది. వరసగా పెద్ద మేడలు, పెద రోడ్డు, బస్సులురిక్షాలు మనుష్యులూ అంతా వక్కసారి ఎల్లా వెడుతున్నారో అని ఆశ్చర్యపోతోంది. అన్నీదాటి రిక్షా వో తోటలోకి వెళ్ళింది. వెంకాలుకి అక్కడికి వెళ్ళడం అంత బాగా లేదు. తోటలు వాళ్ళ వూళ్ళో బోలెడు వున్నాయి. రాజాగారి తోటకెడితే ఎన్ని పళ్ళో అనుకుంది. "ఇక్కడ రోడ్డుకాడ తమ్మ దింపితే బాగుండేది. పోన్లే బటలు అప్పచెప్పాక గురవయ్యని తీసుకెళ్ళమంటా. బడగలు, గాజులు కొనుక్కావి

వోచక్కారం కొనాలి ఎళ్ళేటప్పుడు అను కుంది. వెంకాలు.

రిక్షా ఆపి బట్టల మూట దింపాడు గురవయ్య, చిన్న మూట వెంకాలు చేతికిచ్చాడు. పెద్దగేటు తెరచి గురవయ్య లోపలికెళ్ళాడు. మెట్లమీద ఇటూ అటూ బోలెడు పువ్వులతో మట్టితొట్టెలు కనిపించాయి. వెంకాలు నెమ్మదిగా అవి చూస్తూ ఎక్కుతోంది. ఎదురుగుండా పెద్దమండువా, దాన్నిండా వరుపుల ఇల్లులు కనపడ్డాయి. గదవలో నిల్చుని దిక్కులు చూస్తోంది. మేడ మీంచి గురవయ్య, "వెంకాం పైకిరా అని అరిచాడు. మెట్లు ఎక్కుతోంది. పెద్ద గదులు ఎన్నో కనపడుతున్నాయి. ఎవరి అలికిడీ కనపడలేదు.






వెంకాలు చేతిలో మూట అందుకున్నాడు గురవయ్య. "ఆ పిల్ల ఎవ"రని వుయ్యాల బల్ల మీద కూర్చున్న పెద్దమ్మగారు గురవయ్య నడిగారు.

బటలు విడతీస్తూ. "నా మరదలండి, పట్నం చూపించమని ఎంట పడింది. పెద్దమ్మగార్కి దణ్ణం పెట్టే" అని వెంకాలుకి చెప్పాడు గురవయ్య. వెంకాలు సిగ్గు పడుతూ దణ్ణం పెట్టింది. పెద్దమ్మగారు కట్టుకున్న బట తెల్లగా మెరిసిపోతోంది. ఆ బట్టల్లోంచి వళ్ళు బంగారంగా కనపడుతోంది. కళ్ళ అద్దాల్లోంచి కళ్ళు పెద్దవిగా కనపడుతున్నాయి. వెంకాలు ఆవిడ కేసే చూస్తూ గోడకి అతుక్కుపోయింది. తల పైవ కొంగు ముందుకు జరుపుకుంటూ, ఏమిటే అల్లా చూస్తున్నావు అంటూ పెద్దమ్మగారు కొద్దిగా నవ్వుతూ అడిగారు. ఏం లేదంటూ తల అడ్డంగా ఊపింది వెంకాలు.

లోపల నించి ఒకావిడ చిన్న పిల్లడిని ఎత్తుకుని వచ్చింది, పిల్లాడిని వుయ్యాల మీద దింపి, బట్టలు ఏమి బాగా వెయ్యడం లేదని, గురవయ్యని కసిరింది. "చిత్తం, నీళ్ళకి మా ఇబ్బందిగా వుంది. ఈ పాలి మన్నించాలి" అని గురవయ్య చేతులు కట్టుకు చెప్పాడు. చిన్న పిల్లాడు వుయ్యాల మీంచి దిగి చిన్నగా అడుగులేస్తూ వెంకాలు నిల్చున్న చోటికి వచ్చాడు. వెంకాలు ఎత్తుకునేందుకు చేతులు జాపింది. ఫకపకా నవ్వుతూ వెనక్కి వచ్చేశాడు. వెంకాలు కూడా నవ్వింది. బాబు మళ్ళీ వెంకాలు దగ్గిరకి పరుగెటి చేతులిచ్చాడు.


# దీపావళి

కాంతికి తేజస్సుకు ప్రతీక. లక్షలాది జ్యోతులు వెలిగే దీపావళి రేపును తేజోవంతం చేస్తూ కొత్త సంవత్సరపు రాకను సూచిస్తుంది. మన వదనాలను సర్వదా కాంతివైపు వకే మళ్ళించి చీకట్లను పోద్రోలే సందేశాన్ని ఇచ్చే శుభ దినం దీపావళి.

సిండికేట్ బ్యాంక్ సందేశం కూడా దీపావళి సందేశం వలె తేజోప్రదమైనదే. ఈ బ్యాంక్ నేటి మిమ్ములను గురించి ఆలోచిస్తూ మీ రేపు విషయంలో భద్రతను కల్పిస్తుంది, దీపావళి జ్యోతివలె సిండికేట్ బ్యాంక్ కూడా మీ జీవిత మార్గంలో కాంతి రేఖలను వెదజల్లుతుంది. అనుభవంలోనే ఆ ఆనందానుభూతిని పొందగలరు.

## సిండికేట్ బ్యాంక్

సేవయే జీవన విధానంగల బ్యాంక్

హెడ్ ఆఫీసు : మణిపాల్-576 119 (కర్ణాటక)

వెంకాలు ఎత్తుకు ముద్దుగా పొట్టకి అత్తు కుంది. ఎంతబాగున్నాడో. ఏదో మంచి వాసన బాబుదగ్గర, బాబు మొహంలోకి చూస్తోంది వెంకాలు. పెద్దమ్మగారు. 'ఇందిరా చూడు ఎంత బాగా వెళ్ళాడో ఈ పిల్ల దగ్గరికి,' అంటూ సంబర పడం వెంకాలు చూసింది. బాబు వెంకాలు మొహం రెండు చేతులతో పట్టుకుని నవ్వు తున్నాడుచిన్నమ్మ గారుబాబూఇక్కడకురా అని పిలిచింది. కింద దింపింది వెంకాలు. మళ్ళీ ఎత్తుకోమని మారాం చేశాడు బాబు చిన్నమ్మగారు ఏమంటారో అని బితుకుతూ చూసోంది వెంకాలు. ఎత్తుకోవే అ. కిసిరాడు గురవయ్య. బాబుని ఎత్తుకు పిటగోడ దగ్గిర వెళ్ళింది వెంకాలు. డ్రయివరు వచ్చి కారు లోపల పెట్టమంటారా? అని అడిగాడు పెద్దమ్మగార్ని డాక్టరు కోసం వెళ్ళమన్నా అని కోడల్ని అడిగాడు. మీ ఇష్టం. మీరే కార్లో వెళ్ళి వచ్చినాసరే అని అత్తగార్కి చెప్పి. బట్టలు పద్దు చెపుతోంది ఇందిర. పెద్దమ్మ గారు పిల్లా నీపేరేమిటే అని, బాబుని తనతో కిందకి తీసుకురమ్మని వెళ్ళారు. వెంకాలు గురవయ్య కేసి చూసిందివెళ్ళనా? అన్నట్లు. ఎల్లే పెద్దమ్మగారు రమ్మంటే నన్నడగాలా అన్నాడు. బాబు నెత్తుకు కిందకెళ్ళింది. డ్రయివరు బాబుని తన దగ్గరకు రమ్మన్నాడు. బాబు మొహము తిప్పుకు వెంకాలు మెడ చేత్తో గట్టిగా పట్టు కున్నాడు. ఓ పిల్లా! కారుకాడకి తీసుకురా అని డ్రయివరు పెడుతున్నాడు. పిల్లేటి! ఎంకాలు అని పిలవలేవు? అంటూ బాబుని కుదురుగా ఎత్తుకు డ్రయివరు వెనకే వెళ్ళింది. పెద్దమ్మగారు లోపల కూర్చున్నారు. బాబుని ఇవ్వబోయింది. నువ్వూరావే అన్నారు పెద్దమ్మగారు. ఎక్కడ కూర్చోవాలో తెలీక చూస్తోంది. బాబు పక్కన కూర్చో మని పెద్దమ్మగారు వెంకాలుకి చెప్పారు ఎంత మెత్తగావుంది. ఓచివరగా కూర్చుంది. డ్రయివరు గట్టిగా తలుపేసి వెంకాలుని చూసి నవ్వాడు. బాబు వెంకాలు మెళ్ళో పూసలు చేతిలోకి తీసుకు చూస్తు న్నాడు. వెంకాలు మేడల పక్కనించి కారు వెళ్ళడం చూస్తోంది. అంతా కొత్తగా వుంది.గురవయ్య మంచివోడు కననేఇంత మంచివోరు దొరికారు. తన అన్న చేసే వోళ్ళు లోగిట్లోకి వెడితేనే




కసురుతారు. ఆడు అంతేలే అనుకుంది. వోమేడ ముందు కారు ఆగింది. పెద్దమ్మ గారు దిగారు. వెంకాలు బాబుని ఎత్తుకు దిగింది.జరిగిపోయిన కండువా పైకిపట్టుకు ఆవిడ వెనకే వెళ్ళింది. లోపల మందుల వాసన కొడుతోంది. పెద్దమ్మగార్ని ఇంకా లోపలికి పిల్చుకెళ్ళారు. వెంకాలుని బాబుని బల్లమీద కూర్చో మన్నారు. ఎవరూలేరుకదా అని బాబుని ముద్దు పెట్టుకుంది. బాబు నవ్వుతున్నాడు. తనూ నవ్వుతూ మళ్ళీ మళ్ళీ ముద్దు పెట్టు కుంది. పెద్దమ్మగారు రావటం చూసి లేచి నిల్చుంది. కూడా వచ్చే అతను కొత్తగా పెట్టారా ఈ పిల్లని బాబుని ఆడించేందుకు అని అడిగాడు. అబే లేదు. మా గురవడి మరదలుట. వాడు బట్టలు తెస్తే వాడితో వచ్చింది. మా రవిబాబు ఎవరిదగ్గరకీ వెళ్ళనివాడు. దాన్ని చూసిన దగ్గరనించి వదలటంలేదు అంటూ బాబు తల చేత్తో నిమిరారు పెద్దమ్మగారు. మళ్ళీకారు. సంద డిగా వున్న రోడ్లదగ్గర ఆగింది. పెద్దమ్మ గారు చీటీ, డబ్బు డ్రయివరి కిచ్చారు,

వెంకాయి పెద కళ్ళు చేసుకు డ్రయివరు వెళ్ళిన వేంపే చూస్తోంది. దూరంగా అద్దాల తలుపుల్లోంచి రంగు రంగుల గుడ్డలు దాని పక్కన మెరిసిపోయే గాజులు కొటుఅల్లా వరసగా కనపడ్డ కొట్లన్నీ కార్లోంచి వంగి చూస్తోంది. బాబు వెంకాలు వీపుమీద తన్నటంతో వెనక్కి తిరిగింది. బాబు నవ్వుతూ, పెద్దమ్మగారి వళ్ళోకి వెళ్ళి కూర్చున్నాడు. డ్రయివరు తెచ్చినవి పెద్దమ్మగారి చేతికిచ్చి. 'ఏం పిల్లా! బతకాలని లేదా! అల్లా తల బెటకు పెట్టి చూస్తావ్ ఏ కారో వచ్చి గుద్దుకుందంటే చసావు' అని మందలించి. కారు కదిపాడు. వెంకాలుకి ఆ మాటలకి కోపంవచ్చి గొణుక్కుంటూ తిన్నగా లోపలికి తిరిగికూర్చుంది. గేటు దగర కారు ఆగింది. గురవడు కారు దగ్గరకివచ్చి బాబుని దింపి ఎత్తుకున్నాడు బాబు కిందకి జరిగిపోతున్నాడు వెంకాలు బాబుని తీసుకు ఎత్తుకుంది. పొద్దు తిరిగేదాకా బాబుతో ఆడింది. గురవయ్య.

---

ఒక బోర్డింగ్ స్కూలు మేట్రను డాక్టరుతో "రామూ ఆటలమ్మ నయం చేసినందుకు మీ బిల్లు చాల ఎక్కువ చేశారు. అది అన్యాయం."

"నేను ఇరవై సార్లు విజిట్ చేశాను అని గుర్తుంచుకోండి"


"కాని రామూ తన ఆటలమ్మ స్కూలు పిల్లలందరికీ అంటించిన సంగతి మీరు మర్చిపోతున్నారు డాక్టర్!"

---

తిండితిను, అని వెంకాలుని పిల్చాడు. తోటలో చెట్టు కింద. డ్రయివరుకి కూడా అక్కడే పెట్టారు. వంటాయన వూరికే నెయ్యివంచేస్తున్నాడు. "నాకువెయ్యమోకచప్పగుంటాది" అంటూ వెంకాలు చెయ్యి అడ్డు పెట్టింది. "ఏచే ఎర్రి మొఖమా, నీకిటాంటి నెయ్యి దొరుకుద్దేటి. ఎనుకోపాని. గురవడు కసిరాడు. "నువ్వే తిను నాకు వద్దులే" అని వెంకాలు విస్తరి పక్కకి జరుపుకుంది. వళ్ళేందుకు గురవయ్య బట్టల మూట కిందకి తెచ్చాడు. తోటలో పువ్వులు కొన్ని కోసి మూటకటుకుంది. గురవయ్య ఏచే అన్నీ కొయ్యమాక, చిన్న దొరసాని చూసిందంటే వూరుకోదు. అని గదిమాడు. చూడు ఎంకాలు బాబుని ఆడించేందుకంట వుంటావా? అని పెదమ్మగారు అడుగుతున్నారు. నీ కిటమేనా? రోజూ కార్లో బజార్లన్నీ చూడచ్చు అని వెంకాలుతో అన్నాడు. వెంకాలు వుండనని తలఅడ్డంగా తిప్పింది. పైకి ఎళ్ళి పెద్దమ్మగారికి చెప్పేసిరా, పోదాము అన్నాడు. వెంకాలు పువ్వులు మాసిన బటల మూటలోకి దోపి కండువా సవరించుకుంటూ పైకి వెళ్ళింది. పెదమ్మగారు మంచముమీద కూర్చుని బత్తాయి పండు వల్చుకుంటూ బాబుకి కథ చెప్ప

---

ప్రతాప్ కందసారి షుగర్ మిల్-పెనములు



ఈ పెనములు మాచే వేడికి నిలబడునటువంటి స్వభావము, తగిన బలముగల బీడు తో చేయబడినవి. ఇందు బొగ్గు 3%నుండి 3.2%వరకున్నూ, సిలికాన్ 3.5%నుండి 4% వరకున్నూ వుండేలా చేయుటవలన ఈ పెనములు మన్నిక మామూలు బీడుతోచేసిన పెనములకంటె రెట్టింపు కాలము పనిచేయును. మా వద్ద 54 అంగుళములు, 42 అంగుళములు, 36 అంగుళములు, 30 అంగుళముల వ్యాసములుగల, మందములు, లోతులు ప్రక్క చూపబడిన బొమ్మలోవలె అన్నిటికి ఒకే విధముగా నుండును.

# ప్రతాప్ ఇండస్ట్రీస్

షో రూమ్ : ఫోన్ : 7432
బాలకృష్ణ మార్కెట్టు,
బాబు రాజేంద్రప్రసాద్ రోడ్డు,
విజయవాడ-1

ఇంజనీర్స్ & కంట్రాక్టర్స్

గ్రామ్స్ : "ఫౌండ్రి"

వర్క్సు & ఆఫీసు :
ఎనికేపాడు,
విజయవాడ-5.


(ఫోన్ : 84-34 రామవరప్పాడు)


తున్నారు. వెంకాలు నెమ్మదిగా నేను వెళ్తున్నానని గురవడు చెప్పమన్నాడండి అంది మెట్ల దగ్గర గోడకి ఆనుకుని. బాబు పరుగెట్టుకొచ్చి వెంకాలుని, చెయ్యి పట్టుకు వుయ్యాల బల్ల దగ్గరకి తీసుకెళ్ళాడు. పెద్దమ్మగారు తలగడాకింద నించి రూపాయి తీసి వెంకాలు చేతిలో పెట్టి, మీ అమ్మకి చెప్పి గుడ్డలు తెచ్చుకుంరా అని దాని మొహంలోకి చూశారు. వెంకాలు రానని చెప్పుదామనుకున్నది. వస్తానని చెప్పి కిందకి వెళ్ళింది. బాబు వుండమని ఏడుస్తున్నాడు. వెంకాలుకి వెళ్ళబుద్ధి పుట్టక మళ్ళా పైకి వచ్చి. బాబుని ఎత్తుకుని వూరుకోపెట్టి తోటలో కోసిన దోర జామికాయ చేతిలో పెట్టి మరిపించి వెళ్ళిపోయింది.


గురవయ్య బట్టల మూట రిక్షాలో పెట్టుకు నిల్చున్నాడు. ఏమే ఇంత సేపు చేశా చెప్పి రావే అంటే. ఎక్కు తొందరగా. అన్నాడు విసుగ్గా. రిక్షా పెదరోడ్డు ఎక్కగానే గురవయ్యని, దగ్గరకి రమ్మని చేత్తో పిల్చింది వెంకాలు. పెద్దమ్మగారు ఇచ్చారు అని రూపాయి చూపించింది.


గాజు లేసుకుంటానంటూ కొట్టు కోసం వెతుకుతోంది. తొందరగా కానీ అంటూ. గాజుల దుకాణానికి పిల్చుకెళ్ళాడు గురవయ్య. అందులో ఏవి తీసుకోవాలో తెలీక తెల్లబోయి చూస్తోంది. ఈ పిల్లకి గాజు లెయ్యండి అని గురవయ్య చెప్పాడు. అద్దాల్లో మెరుస్తున్న గాజులు వెయ్యమంది. తీరా తనచేతికి వేశాక నచ్చలేదు. ఏటో బాగాలేదు అనుకుంది. బాగున్నాయిలే పద అంటూ గురవయ్య డబ్బులిచ్చి తీసుకొచ్చాడు వెంకాలుని. చంద్రోడికి చక్కెరాలం కొనుక్కెడదా మంటే కావడదేం అంది గాజులి చూసుకుంటూ.

ఈడ. సక్కెరాలు దొరకవు బిళ్ళలు కొనుక్కొస్తా బండిలో కూకో. అని వెళ్ళి తెచ్చాడు. ఇంటికి చేరే సరికి సత్తాలు బియ్యం ఏరుకుంటూ గడపలో కూర్చుంది. గురవయ్య ఎదురొచ్చిన కొడుకుని ఎత్తుకుని బిళ్ళలపొట్లం చేతిలో పెట్టాడు సరే, ఈ ఎలదాకా ఏం చేశా, అంటూ సత్తాలు మూతి ముడుచుకు వంచలోకి వెళ్ళి పోయింది. ర తమ్మ కూతురు దగ్గరకొచ్చి చేతి గాజులు చూసి బలే గున్నాయే నువే యేరుకున్నావా? అని సంబరపడింది. గురవయ్య జేబులో చిల్లర తీసి వెంకాలుకిస్తూ ... దిన్ని జమిందారు







గదిలో వేసుకో నీ చాప అనగానే, వెంకాలు కళ్ళు కృతజ్ఞతతో మెరిసిపోయాయి.


వెంకాలు వచ్చిన కొన్నాళ్ళకే పెదమ్మగారి కూతురూ, అల్లుడూ వచ్చారు వచ్చిన దగ్గరనించీ ఎప్పుడూ కారో తిరగటమే. బాబుని తీసుకెళితే బాబు వెంకాలుని రమ్మని మారాం చేసేవాడు. చిన్నమ్మ గారు దాన్ని ఎందుకు. ఇంటి దగ్గర వుంటే ఏదయినా పనేనా చేస్తుందన్నా అల్లుడుగారు రమ్మని పిలుకెళ్ళేవారు. వాళ్ళు వున్నన్నాళ్ళు వెంకాలుకి ఎంతో బాగుంది. షారంతా ఎన్నోసార్లు చూసింది. ఇంకా ఎన్నో చోట్లకి పిల్చుకెళ్ళారు. వెంకాలుకి కొత్త పరికిణీ గుడకా ఇచ్చారు. వాళ్ళు వెడుతూంటే వెంకాలుకి కళ్ళు నీళ్ళతో నిండాయి. బాబు మామయ్య మెడ పట్టుకు వదలకుండా ఏడ్చాడు. చిన్నమ్మగారు తీసుకుంది. దిగిపోవాలని తన్నుకుంటే కోపంతో బాబుని కొట్టారు బాబు ఏడుస్తూ వెంకాలు దగ్గరకి వచ్చాడు


బాబుని బుజంమీద పడుకో పెట్టుకొని వీపు రాస్తూ రైల్లో కూర్చున్న అమ్మాయిగారిని అల్లుడుగార్ని చూస్తోంది. బాబుని బాగా ఆడించు అల్లుడుగారు వెంకాలుకి చెపుతూ వుండగానే రైలు నడుస్తోంది. వెంకాలు కళ్ళమ్మట నీళ్ళు కారుతున్నాయి. పెద్దమ్మగారి తెల్ల పంచె కళ్ళ నీళ్ళని దాచలేక వంటికంటుకుంది. కారో చిన్నమ్మగారు. చంటాడు. వాడు ఏడిచాడంటే అర్థముంది. మీరు కూడా ఏమిటి అని నవ్వింది.

బాబు ఇప్పుడు పెద్దమ్మగారి గదిలోనే పడుకుంటున్నాడు. అన్నం తినేటప్పుడు కూడా వెంకాలుని ఎదురుగా కూర్చోమని పట్టుపడతాడు. ఇప్పుడు ఇంట్లో పిల్లలా అయింది. అందరూ వెంకాలునే పిలుస్తారు. అన్నీ చురుగ్గా చెయ్యటం నేర్చుకుంది. చిన్నమ్మగారి గది సర్దటం దగ్గర నించి. రేడియో పెట్టటం అయ్యగారికి ఫోను వస్తే అమ్మగారికి చెప్పటం అన్నీ వెంకాలే చేస్తుంది మాలి తెచ్చిన పువ్వుల్ని ఎంతో అందంగా అమరుస్తుంది. పువ్వుల్ని చూసినప్పుడల్లా పెద్దమ్మగారి. అల్లుడు కనపడ్డట్లవుతుంది. పువ్వులు ఎలా సర్దాలో నేర్పారు. ఇప్పుడు బోలెడు కలువపూలు తెస్తున్నాడు మాలి. అప్పుడు ఒక్కటి దొరకడమే ఎంతో కష్టమయ్యేది. పెదమ్మగారికి పూజకి పువ్వులు కోసి తెస్తుంది. బాబుగదిలో బొమ్మలు తిరిగి నట్లు పెడుతుంది. వాటికి పువ్వులు పెడుతుంది. వెంకాలు చాలా మారింది. చీకటితో లేచి స్నానంచేస్తుంది. జడ వదులుగా అల్లుకుంటుంది. పెదమ్మగారి కూతురిచ్చిన పక్క పిన్నులు పెట్టుకుంటుంది. చివర రిబ్బను కట్టుకుంటుంది. వారిచ్చిన పౌడరు డబ్బా దులుపుకు పూసుకుని. నాజూగ్గా బొట్టు పెట్టుకుని అద్దంచూసుకు ఇప్పుడెంత బాగున్నానో అని సిగుపడుతుంది. బాబులేస్తాడేమోనని తన మాట మర్చి పరుగు పెడుతుంది. ఆరోజు మబ్బులు దట్టంగా పడ వూరిమీదకి వస్తున్నాయి. మెరుపులు. బాణసంచాలా చప్పుడు చేస్తూ వురుముతోంది. బాబు భయంతో వెంకాలుని కరుచుకు కూర్చున్నాడు. ఆగి వాయించే బేండు మేళంలా వురుములూ మెరుపులూ ఇంటి చుట్టూ తిరుగుతున్నాయి.

వర్షం మొదలు పెట్టింది. కిటికీలు [illegible]మంటే బాబు వదలటం లేదు. [illegible]గులా మొదలు పెటిన ధార పెద్దదయి. ఇంటి చుట్టూ పిల్ల కాలవలు ప్రవహిస్తున్నాయి. బాబు తలకి గుడకప్పి కిటికీ దగ్గరకి తీసుకెళ్ళింది. తోటలో మొక్కలు వానకి తట్టుకోలేక వరిగి కిందపడుతున్నాయి. పువ్వుల రేకల్ని వాన విడదీస్తోంది. నీటి బరువు మొయ్యలేక పువ్వులు విలవిల్లాడుతున్నాయి. సిమెంటు పడవలో కలవపూలు రేకలు, విడివిడిగా తిరుగుతూ మళ్ళా కలుస్తూ విచారంగా చినుకుల్ని తప్పించుకు తిరుగుతున్నట్టు వున్నాయి. పెదమ్మగారి కేకతో వెంకాలు తొందరగా కిటికీ మూసి బాబుని తీసుకు హాలోకి వెళ్ళింది అయ్యగారు కంగారుగా ఇటూ అటూ తిరుగుతూ. వుండడం వెంకాలుకి అర్థం కాలేదు. చివర గదిలోంచి చిన్నమ్మగారి మూలుగు గట్టిగా వినపడుతోంది. పెద్దమ్మగారు కళ్ళు తుడుచుకుంటూ. బాబుకి బువ్వ పెడతా కానీ నువ్వు చిన్నమ్మగారి గది దగ్గర వుండు అని వెంకాలుకి చెప్పారు. బాబు వెంకాలు కోసం ఏడుపు మొదలు పెట్టాడు. లోపలినించి అమ్మగారి ఏడుపు, వంట





ఇంటి దగ్గిర బాబు ఏడుపు వెంకాలుకి గట్టిగా వినబడుతున్నాయి. ఏమిటోలా అయింది. గోడకి చేరబడింది. గది తలుపు తెరుకుచు, తెల్ల బట్టల మిస్సమ్మ అయ్యగారి దగ్గిరకి వెళ్ళడం చూసింది. దూరంగా పెద్ద పిడుగుపడ్డ చప్పుడు అవటంతో వెంకాలు కింద పడింది. మెళుకువ వచ్చేసరికి బాబు కొంత దూరంలో కిందపడుకుని నిద్రపోవటం చూసేసరికి వెంకాలుకి, ఏదో తప్పు చేసినట్టు బాధవచ్చి బాబుని మంచంమీద పడుకోపెట్టింది. బాబుకి చెల్లెలు పుట్టిందే వెంకాలు అవి ఎంతో సంతోషంగా పెద్దమ్మగారు చెప్పి. నిద్దరపోయాడా తిక్క తెచ్చుకు తండ్రి చేత దెబ్బలు తిన్నాడు. నువ్వు తిస్తావేమో అంటే, వళ్ళు తెలీకండా పడివున్నావు. పిడుగంటే భయమేమిటే! అని ఆదరంగా చూశారు.

మీరువుండి మా బాబుని ఎందుకు కొట్టనిచ్చారూ అంటూ బాబు వీపు నిమురుతూ ఏడుస్తోంది వెంకాలు. పాప పెరుగుతున్న కొద్దీ బాబుని అసమానం కసురుతున్నారు చిన్నమ్మగారు పాపకి ఏది కొన్నా బాబుకి కూడాకొనమని వెంకాలు మూర్ఖంగావాదించి పెద్దమ్మగారిచేత కొనిపించుతోంది. బాబుకి ఇప్పుడు బోలెడు బొమ్మలు. గది అంతా ఎన్నో వున్నాయి. వుయ్యాల్లో పడుకుని వాటిని చూస్తాడేకాని విరక్కొట్టడం మానేశాడు. వెంకాలు ఒకొక్కసారి ఒకొక్క బొమ్మని బాబు పక్కన పెట్టి వాటితో మాట్లాడుతుంది. బాబు కాలిమీదకాలేసుకుని బుగ్గని వేలు పెట్టుకు వెంకాలు చెప్పేది వింటాడు. మధ్యలో పకపకా నవ్వుతాడు. ఏదో అడగబోయి వూరుకుంటాడు. చిన్నమ్మగారు పాపని కూడా ఆ గదిలో వదుల్తారు బొమ్మలు అందకండా దాచేస్తుంది వెంకాలు. పాప మారాం మొదలు పెడుతుంది. అమ్మాయిని బయటికి తీసుకెడుతుంది.

చిన్నమ్మగారు విలవిల్లాడుతూ ఏం చేశావే అని గదుముతుంది. నాకాడ వుండగంట అంటూ వెంకాలు బాబు దగ్గరకి వెళ్ళటం అలవాటయింది. ఆరోజు గురవడు బట్టలు తెచ్చి, వెంకాలు. మీఅమ్మ వొచ్చిందే. కింద కూకుంది ఎళ్ళు అని చెప్పాడు. బాబుని తీసుకు కిందకి వెళ్ళింది. కూతుర్ని చూసే ముచ్చటేసింది. నలుపు రంగు విరిగి వల్చబడింది. చంపలు బలంగా గుండ్రపడ్డాయి. రుప్పతల ఎరుపురంగు

వదిలినట్లుగా నిగనిగలాడుతూ అల్లావంకులు జడలో ఇమిడాయి. కళ్ళు తెల్లగా మెరుస్తూ తల్లిని చూడగానే పెద్దవయ్యాయి సంతోషంతో. అల్లాచూస్తావే అమ్మా అంటూ నవ్వుతోంది వెంకాలు. బుగ్గలు బలిసి నోరు చిన్నదయి. పళ్ళు తెల్లగా కొద్దిగా కనపడుతున్నాయి. రత్తమ్మకి కూతుర్లో మొగుడు పోతిరాజు పోలిక కదిలినట్టు కనపడింది.

ఎట్టా తయారయిందో చూశావా? అన్నాడు అప్పుడే అక్కడికి వచ్చిన గురవయ్య రత్తమ్మతో. గిన్ని వాణ్ణం వంటబట్టింది. మీ మావ కూడా నే యెల్లే సరికి పెద్ద కాపు ఇంట్లో వుండేవాడేమో. ఇల్లాగే బలే హోషుగా వుండేవోడు. అదే సూత్తన్నా. ఇందాకటించీ. అచ్చం తండ్రి ముద్దర్లా ఆపడుతోంది. ఆ తండ్రే వుంటే ఎంతమురిసిపోనో. నే యేంసేతునే కూతరా? అంటూ వెంకాలు బుగలు చేత్తో రాసి తలమీద మెటికలు విరుచుకుంది రత్తమ్మ. బాబు వింతగా చూస్తున్నాడు. వెంకాలుతో వెళ్ళేదాకా. దగ్గరగా వుండి వెళ్ళలేక వెళ్ళలేక వెళ్ళింది రత్తమ్మ. చిన్నమ్మగారు చెల్లెలు పెళ్ళికి వెళ్ళే హడావిడిలో. బాబు విషయం బొత్తిగా పట్టించుకోవటంలేదు. ముందు పాపని తీసుకు చిన్నమ్మగారు వెళ్ళిపోయాక పెదమ్మగారు కూతురు దగ్గరకి బయలుదేరారు. బాబుని. వెంకాలుని కూడా తీసుకువెళ్ళారు. స్టేషనుకి పెదమ్మగారి అల్లుడు వచ్చారు. బాబుని ఎత్తుకు ముద్దు పెట్టుకొని పెద్దమ్మగారి చేతిలో చిన్న పెట్టె తీసుకున్నారు. పెదదానివయ్యావే అని వెంకాలుని చూసి నవ్వారు. జరిగిన పమిట సరిచేసుకుని సిగ్గుతో పెద్దమ్మగారి వెనక్కి జరిగింది వెంకాలు. ఇంటికి వెళ్ళగానే పెద్దమ్మగారు కూతురు దగ్గర కూర్చున్నారు. బాబుని మామయ్య ఎత్తుకు తిరుగుతున్నారు. కుక్కపిల్ల అందర్నీ వాసన చూస్తూ తిరుగుతోంది. ఆ ఇంట్లో ఎక్కడచూసినా పువ్వుల తొట్టిలే కనపడుతున్నాయి. కలవపూలు చేత్తోపట్టుకున్న బొమ్మలు గోడలకి పెట్టి వున్నాయి. బాబు చేతి నిండా కలవపూలు పెట్టి పెద్దమ్మగారి దగ్గరకి తీసుకువచ్చారు. అల్లుడుగారువెళ్ళిన రోజు అలసటగా పెదమ్మగారు ఎక్కడికీ రానన్నా అల్లుడుగారు ఇప్పుడవచ్చేద్దా



ఉలి చెక్కిన ఉవిద

ఫోటో : ఎస్. రామయ్య. హైద్రాబాద్

మంటూ బలవంతంగా తీసుకెళ్ళారు. అక్కడవున్న న్నాళ్ళూ ఎన్నో పువ్వుల తోటలకి దూరంగా కొండల మీదకి, సినిమాలకి, పార్కులకి తెగతిప్పారు పెద్దమ్మగార్ని, బాబుని, వాళ్ళతో వెంకాముని బాబుకి కొన్నవన్నీ వెంకాలు భద్రంగా దాచేది. మళ్ళీ వూరికి వెళ్ళాలంటే అందరికీ కష్టంగానే వుంది రైలు కదిలింది. వెంకాము కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

పెద్దమ్మగారు కూతురుతో ఈపిల్లఒక్కక్షణం వదలకుండా. నాకు కావల్సినవి కనుక్కుంటుంది. మాట పూర్తి కాకుండానే రైలు గట్టు దాటింది. ఇంటికి వచ్చినా వెంకాలు అక్కడ తిరిగినవన్నీ బాబుకి కథల్లా చెపుతోంది. ఈ సారి చిన్నమ్మగారు వచ్చిన దగ్గరనించీ పాపని ఆడించమని వెంకాలుని కసురుతున్నారు. వెంకాలు ఇద్దర్నీ తోటలో తిప్పుతూ పువ్వుల మొక్కలతో ఆడుతోంది. పువ్వులన్నీ కోసి కట్టలు కడుతుంది. మేడ మీద బాబుగది గుమ్మానికి పెడుతుంది వెంకాలు. పాప పుట్టిన రోజు వస్తోందని ఇల్లంతా సున్నాలు, రంగులు వేస్తున్నారు పెదగేటుకి నీలంరంగు వేశారు.

బాబు గదికి లేత పసుపురంగు వేశారు. గది అంతా మళ్ళీ సర్దింది వెంకాలు. బాబు బొమ్మ చెయ్యి పాప విరిచింది. బాబు పాపని తోసి బొమ్మ లాక్కున్నాడు. పాప గుక్కపెట్టింది. చిన్నమ్మగారు బాబునికొట్టి పాపని గుండెల కత్తుకుంది. విరక్కొట్టింది పాపవుతే బాబుని కొడతారేంఅని వెంకాలు బాబుని ఎత్తుకుంది. నోరు ముయ్యి నిమ్న

మానిపిస్తేకాని. వాడి పెంకితనం వదలదు, అంటూ పాపని తీసుకువెళ్ళి పోయింది. బాబు అయ్యి వెంకాలు మెడని చుట్టుకుని ఎగుపులతో ఏడుస్తున్నాడు. వెంకాలు బాబుని గట్టిగా అతుకుని తను కూడా ఏడుస్తోంది. పెద్దమ్మగారు అక్కడికి రావటంతో ఇంకా ఎక్కువయింది ఏడుపు. చూడండి ఎల్లా దద్దు రెక్కిందో అంటూ బాబు బుగలు చూపిస్తూ ఏడుస్తోంది వెంకాలు. ఇలా తీసుకురా బాబుని అని చిన్నమ్మగారు గట్టిగా కేక పెట్టటంతో కళ్ళు తుడుచుకు తీసుకెళ్ళింది వెంకాలు. బాబు బెదురుతూ తల్లి దగరకి వెళ్ళాడు. రెండు రోజులు ముందే చిన్నమ్మగారి చెల్లెళ్లూ, తల్లీ వచ్చారు. పెద్ద చెల్లెలు కూతురు బాబుని అస్తమానం గిల్లటంతో బాబు వెంకాలు చంక దిగటంలేదు.

తెల్లవారి పాప పుట్టిన రోజు అనగా పెద్దమ్మగారి అల్లుడూ, కూతురూ వచ్చారు. బాబుకి మెరిసిపోయే పైజామా, జుబ్బా తెచ్చారు వెంకాలు సంతోషానికి అంతు లేదు. ఎన్నోసార్లు బాబు వంటికిపెట్టి చూసుకుంది. మళ్ళీ మడిచి బాబు పెట్టెలో పెట్టింది. చిన్నమ్మగారి చుట్టాలంటే వెంకాముకి ఇష్టంలేకపోయినా. చెప్పిన పని చేస్తుంది. పెద్దమ్మగారి కూతురంటే అడిగి అడిగి అన్నీ చెయ్యటం కనిపెట్టి,


---

ఒక ఊళ్ళో పెద్ద సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జెండాలు, ఆర్చీలు కడుతున్నారు. భజంత్రీ మేళం సిద్ధంగా ఉంది. ఆ దారిని పోతున్న పొరుగూరువాడు "ఏమిటీ హడావిడి?" అని అడిగాడు. ఆ ఊరి రైతు, మొన్న మాలపల్లి అంటుకొని రెండు వందల ఇళ్ళు కాలిపోయాయిగా, అది చూడటానికి మంత్రిగారు వస్తున్నారు. పంచాయతీ బోర్డు ఆయనకు సన్మానం చెయ్యాలని సంకల్పించింది.

---

చిన్నమ్మగారి తల్లి. వెంకాల్ని కూతురు చేత తిటించింది. ఆ తెల్లవారి ఇల్లంతా హడావిడిగా వుంది.

పాపకి హారతి ఇచ్చి స్నానం చేయించారు. కొత్త బట్టలు, నగలు. బుగ్గని చుక్కతో ఎంతో బాగుంది పాప. వెంకాలు కిటికీ ఇవతల నించి చూసి బాబుకి కూడా కొత్తవి తొడగాలన్న వుబలాటంతో గదిలోకి పరుగెట్టింది. బాబుకి బట్టలు కట్టి





పాప దగ్గరకి తీసుకొచ్చింది. ఎవరడిగి కట్టావే అని చిన్నమ్మగారి తల్లి వెంకాల్ని కసిరింది. నీకు పెత్తనం ఎక్కువయిందిలే, అయినా నీ తప్పులేదు లే ఇంటి మనిషిలా నిన్ను. బయటవాళ్ళల్లా మమ్మల్ని చూసే మీ పెద్దమ్మగార్ని అనాలి అంటూ సాధిస్తోంది. ఆ మధ్యాహ్నమంతా బాబుని తోటలో చెట్లకిందే ఆడించింది. దోరజామకాయలు కోసి జేబులో పెట్టింది వెంకాలు.

డ్రయివరు హడావిడిగా తిరుగుతున్నాడు. ఎవరెవర్నో కార్లో తీసుకొస్తున్నాడు. బాబుని పైకి తీసుకురమ్మని కబురు వచ్చింది. బాబుకి, పట్టు చొక్కా పైజామా తొడగమని ఇచ్చారు చిన్నమ్మగారు. చాలా కార్లు వచ్చాయి. ఇంట్లో చాలా బల్బులు వెలిగాయి. తోటలో నీలం లైటు మెరుస్తోంది. మేడనిండా దీపాలు. చిన్నమ్మగారు బట్టలు నగలు మెరిసిపోతున్నాయి దీపాల్లో పెద్దమ్మగారు అలిసినట్టుగా వరండాలో కూర్చుని వేడుక చూసున్నారు. బాబు ఒక్కడూ తనగది తలుపు వెనకాల నిలబడి ఏడుస్తున్నాడు. వెంకాలు బాబుని బతిమాలుతోంది. చిన్నమ్మగారు కళ్ళజోడు తుడుచుకుంటూ బాబు గదిలోకి వచ్చి. ఇంక విన పడ కూడదు. ఏడుపు అని బెదిరించటం విని పెద్దమ్మగారు అక్కడికి వచ్చారు. ఆ పచ్చి జామకాయ తిననివ్వలేదని ఈ ఏడుపు, అసలు దీన్ని తన్నాలి వెధవ తిళ్ళు అన్నీ నేర్పింది, అంటూ పెంకాము నిగదిమి పెద్దమ్మగార్కి చెప్పింది కోడలు, పోనీలే అంటూ బాబుని తన దగ్గరకి తీసుకున్నారు పెద్దమ్మగారు. గురవయ్య వచ్చి చాలా సేపయినా పైకి వచ్చేందుకు జంకుతూ కిందే తిరుగుతున్నాడు


డయివరు పైకి వెడుతుంటే ఆ వెనకే పైకి వచ్చాడు. పెద్దమ్మగార్కి నమస్కరించి, ఈ పిల్లకి మనువడిగేందుకు తెల్లారి వతున్నారండి. మా యత్త పిల్చుకు రమ్మంటే వచ్చానని చెప్పాడు. అప్పుడే ఏం తొందర్రా దాని పెళ్ళికి? అని వెంకాలు వెళ్ళటం ఇష్టంలేక పెద్దమ్మగారు పంపటానికి ఇష్టం చూపలేదు. కుదరకపోతే తీసుకొచ్చి వదిలేత్తానని గురవయ్య చెప్పాడు.

వెంకాలుకి కూడా వెళ్ళాలని లేదు తానెళ్ళిపోతే బాబుని చిన్నమ్మగారు కొడతారేమో. మళ్ళీ ఎవర్నయినా పెడితే




సరీగ్గా చూస్తుందో లేదో అనుకుంటూ వుండగానే కళ్ళు నిండాయి నీళ్ళతో వెంకాలుకి. మరిరాయె, పొద్దు పోకండ ఎల్దాం అన్నాడు గురవయ్య. తిండి తిని వెళ్ళు అని పెద్దమ్మగారు అన్నారు. బాబు వెత్తుకు గదిలో కెళ్ళి బొమ్మలన్నీ చూసుకుంది వోసారి వెంకాలు. బాబు వో బొమ్మ చేతిలోకి తీసుకున్నాడు. కిందకి వెళ్ళింది. వెంకాలు తన గుడ్డలు మూట కట్టుకు మళ్ళీ పెద్దమ్మగార్కి చెప్పి కళ్ళు తుడుచుకుంటూ చిన్నమ్మగారి కోసం చూసింది. వచ్చిన వాళ్ళతో మాట్లాడుతూ పెద్దహాల్లో కూర్చున్నారు. పిలవటం ఎందుకులే అని కిందకెళ్ళిపోయింది. బాబుని పెద్దమ్మగారి అల్లుడుగారు ఎత్తుకుని తోటలో తిరుగుతున్నారు. పెద్దమ్మగారు బెంచీమీద కూర్చున్నారు. వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ బాబూ ఎల్తున్నా అంది వెంకాలు. బాబు వద్దని వెంకాలు దగ్గరకి వచ్చాడు. వోసారి ఎత్తుకు ముద్దెట్టుకు ఇచ్చేసింది వెంకాము. బాబు బుగ్గలు నీళ్ళతో తడిశాయి. చేతిలో బొమ్మ వెంకాలుకి ఇచ్చాడు పెద్దమ్మగారు జాలిగా చూశారు. అల్లుడుగారు రెండు రూపాయలు వెంకాలు చేతిలో పెట్టారు. బాబు బుగ్గమీద నీళ్ళు చేతితో తుడిచి, కొంగుతో తన కళ్ళని వత్తుకుంటూ వెంకాలు వెళ్ళిపోయింది. బాబు గట్టిగా పిల్చి ఏడుస్తున్నాడు.

రిక్షా వెడుతున్నా చాలా దూరం వినపడినట్టు భ్రమగా వుంది వెంకాలుకి, బాబు నీకాడ బాగా అలవాటుపడ్డాడు అని గురవయ్య వెంకాలుతో అన్నాడు. దారిలో వూ, అంది తప్ప మాట్లాడలేదు. రత్తమ్మ బండిదగ్గరకొచ్చి కూతుర్ని దగ్గరకి తీసుకుంది. గుండల్లే అయిందే నీ పిన్న కూతురూ, అని నవ్వుతోంది సత్తాలు. దిష్టి పెట్టమోకే అంటూ వెంకాలుని లోపలికి తీసుకెళ్ళింది తల్లి. ఆ రాత్రి వెంకాలుకి బాబు చాలాసార్లు గుర్తుకొచ్చాడు. తెల్లారి పెళ్ళి పెద్దలు వచ్చారు. మాటలు జరిగాయి వెంకాలు నచ్చిందన్నాడు. బంగారం ఎంత పెట్టేది తేల్చుకున్నారు. పెద్దాఫీసులో కారు నడుపుతాడంట ఆ యబ్బాయి అని వెంకాలుకి తల్లి చెప్పింది. అబ్బాయి ఏటి ఏనుగల్లే వుంటేనంది వెంకాలు. వూరుకోయే, ఆళ్ళు ఇనపో యేరుఅని సత్తాలు గదమాయించింది. పెద్ద వెడుతూ ఇంకో వారంలో మూరాలు వున్నాయంట మీకు సమ్మతమే నా" అని అడిగాడు. "అందరికిష్టమవుతే నాదేటి వుందిలే. అని సత్తాలుతో" అంది రత్తమ్మ. ఈ పెళ్ళి పెద్దమ్మగారి డ్రయివరుకే ఇచ్చి చేస్తే తను బాబుకాడే వుండవచ్చుగా? ఈ మాడు మొఖమోడుకంటే ఆ డ్రయివేరు ఎంతో బాగుంటాడు. ఎప్పుడూ సరాసకాలు ఆడేవోడు. తను చెప్పకుండా వచ్చేసినందుకు తిట్టుకుంది వెంకాలు. ఇప్పుడు చెపితే మాత్రం ఊళ్ళు వొప్పుకోవద్దూ. రోజూ గుళ్ళోకెళ్ళి పువ్వులు తెచ్చుకుంటోంది వెంకాలు. బాబు ఇచ్చిన బొమ్మని భద్రంగా దాచుకుంది. అప్పుడే తమ బాబుని చూసి వారమయింది. "ఏం చేస్తున్నాడో రేపు గురవయ్య ఎల్లి వస్తే తెలుద్ది, అనుకుని తృప్తిపడింది. పువ్వుల కెళ్ళి వచ్చేసరికి అప్ప కొడుకు బొమ్మ తీసి చెయ్య విరక్కొట్టాడు.అది చూడగానే వెంకాలుకి శివమెత్తినట్టయి రెండు బాదింది పిల్లాడిని, ఏకేం రోగమే పిల్ల



గాడిని కొడుతున్నావంటూ, సత్తాలు వెంకాలు నెత్తిమీద మొత్తింది. బొమ్మ తీసుకు అప్పని విదిలించి ఆటకి పరుగెట్టింది వెంకాలు. ఆ బొమ్మ కావాలంటూ సత్తాలు కొడుకు కిందపడి దొర్లుతున్నాడు, వీధిలోకి చూసే వెంకాలు కనపడలా. పక్కింటినాగి ఏటికావాలిఅని అడిగింది. ఆ వెంకాలు ఎక్కడ సచ్చిందో, చూడు, ఆ బొమ్మ కావాలంట ఈడికి అంది సత్తాలు, వెంకాలు వచ్చిన దగరనించీ దాని బటలూ హోపు చూస్తూంటే నాగికి వళ్ళుడుకుతోంది. దాన్ని ఆడుచుకొచ్చి తన్నించాలనుకుంటూ తలుపు గొళ్ళెంపెట్టి, గుడివేపు పరుగుపెట్టింది. నూతి గోడమీద వయ్యారంగా కూర్చుని బొమ్మచెయ్యి అతక పెడుతోంది వెంకాలు. నాగి అదాటుగా పట్టుకోబోయింది. వెంకాలు విదిలించుకు అటు దిగబోయి, వెనక్కి తూలింది. నాగి పట్టుకోలేక కేకలు పెడుతోంది. వెంకాలు గట్టు పట్టుకుంది. చెయ్యి జారిపోతోంది. నాగికి బలం చాలక వదిలేసింది. జనం పోగయి పయికి తీసేసరికి కొనవూపిరితో వుంది వెంకాలు. రత్తమ్మ గోలపెడుతూ కూతురుమీద పడిపోయింది. సత్తాలు నాగిని తిట్టిపోస్తోంది. దాన్ని చూళ్ళేక కంట్లో కారమెట్టుకున్నావు. నువ్వు తొయ్యకపోతేనే పడిందంటావా, మరీ పున్నాని చెడితే సుచ్చేగా పిలవమంది? మళ్ళీ ఇప్పుడు మాట తిప్పేసింది సూడండి అని పక్కవాళ్ళకి నాగి చెప్తోంది గురవడు పైగుడ్డ మొహాని కడం పెట్టుకు అప్పుడే వచ్చిన పెదమ్మగార్ని చూసి ఏడ్చాడు. ఎం జరిగిందో అంతా సత్తాలు పెద్దమ్మగార్కి చెప్పి. కొడుకునీ తన్నీ తిట్టుకుంటూ ఏడుస్తోంది. జనాన్ని జరగమని పెద్దమ్మగార్ని వెంకాలు దగ్గరికి పిలుకెళ్ళారు. వెంకాలు వూపిరి కొట్టుకుంటోంది. బాబుకి ఇది వచ్చిన దగరనించి జ్వరం, బెంగ జ్వరమేమో దాని పిల్చుకెడదామని వచ్చా. ఇల్లా చూడాలి వచ్చింది. అంటూనే పెద్దమ్మగారి విశాలమయిన కళ్ళు నీళ్ళతో నిండి ప్రేమ వ్యక్తం చేస్తూ వెంకాలు నుదిటి మీదకి చేరాయి. వెంకాము అని పెదమ్మగారు పిల్చారు. వెంకాము కళ్ళు తెరుచుకున్నాయి. తల్లిని చూసింది. పెద్దమ్మగారి కళ్ళల్లోకి చూసింది. ఆ చూపు మరి తిరగలేదు. రత్తమ్మ పెద్దపెట్టున గోల పెడుతూ వెంకాలుమీద వరిగిపోయింది. పెదమ్మగారి పెదిమలు వణికాయి. కళ్ళనీళ్ళు మెళ్ళో స్ఫటికాల మించి జరుగుతున్నట్టు కిందకి జరుగుతున్నాయి కారు దగ్గరకి వెళ్ళి డ్రయివరు చేతికి డబ్బిచ్చి గురవయ్యకి ఇచ్చి రమ్మన్నారు. గురవయ్య కండువా కప్పుకుని పెదమ్మగార్కి దణ్ణంపెట్టి మీతాడవున్నా బతికేదేమో. పాపిష్టోణ్ణి పిల్చుకొచ్చానంటూ భోమని. మా కులంలో పుట్టాలిన పిల్ల కాదండి. మొదటినించీ పెద్ద బుద్దులు. ఆలోచనలు. అన్నీ ఇయాలతో తిరిపోయాయి అనుకున్నాడు అంతే. వుందిఋణం, అని పెదమ్మగారు నిట్టూర్చి వెళ్ళిపోయారు. ఇంటికి వెళ్ళినా వెంకాలు తిరుగుతున్నట్టే అనిపించింది.

బాబుకి ఆ రాత్రి చంటిపిల్ల గుణం వచ్చింది. మొదట వచ్చి తిరిగింది. రాత్రి మళ్ళీవచ్చి తిరిగినట్టు అనిపించినా పేనత పళ్ళో తల వరిగిపోయింది. బాబు పైజామా చొక్కా మెరుస్తూనే వున్నాయి. బాబు మరి నవ్వడు. బాబుకోసం తోటలో చెట్లు పువ్వులూ హోరుమని రోదిస్తూ. ఆకాశంతో మొరపెట్టుకుంటున్నట్టు గాలి విచారంగా కదులుతోంది. బాబు గది తలుపులు గాలికి తోడుగా టపటపలాడి రోదిస్తున్నాయి. బాబు గదిలో బొమ్మలు ఇంకా నిర్జీవంగా చూస్తున్నాయి. జీవన జ్యోతి ప్రకృతిలో సజీవమైన స్థానం చేరుకుంది. ప్రకృతిలో కలిసిన జీవుడికి సుఖ దుఃఖాలుఅంటవు. బాల్యం ప్రకృతి కోసం అనుక్షణం రోదిస్తుంది. మాయ. అడ్డు నిల్చి జీవుణ్ణి అన్ని దశలకి ఆహ్వానిస్తుంది. పెద్దమ్మగారు దుఃఖంతో జీవుణ్ణి గురించి ఎక్కడఎక్కడో వెతుక్కున్నారు. బాబూ. వెంకాలు కలిసి ఒక్కటయినట్టు బాబు నవ్వులూ, వెంకాలు చూపులు చెట్ల పై నక్షత్రాల్లో మెదులుతున్నాయి. తను కూడా ఎప్పుడో, యాత్ర ముగించుకు వాళ్ళని చేరుకుంటాననే ధైర్యంతో దుఃఖానికి మరుగుపడటం, అలవచ్చుకున్నారు బాబు నేర్పిన వేదాంతం. జీవితము బొమ్మలాట, ఎన్నో కొత్త బొమ్మలు వస్తూవుంటాయి. పాతవి వెలిసి విరిగి ముక్కలవుతాయి. కొన్ని కొత్తలోనే శిథిలమవుతాయి. పోయిన బొమ్మ ఖాళీ మళ్ళీ ఇంకోటి పూడుస్తుంది. అంతే జీవితం. రోజూ బాబు గదిలో బొమ్మలు కొంతసేపు చూస్తేనే గాని పెద్దమ్మగారి మనసుకి తృప్తి వుండదు. ఆ బంధము ఏ విధంగా వదులుకోవాలో తెలుసుకోలేక, ఆత్మ రోదిస్తూ కాలం గడుపుతోంది. ★

